# పోలింగ్‌లో ఎదుల్లబంధం ఫస్ట్.. క్యాతనపల్లి లాస్ట్..



కోటపల్లి మండలంలో అత్యధికంగా ఓటింగ్ నమోదైన ఎదుల్లబంధం పోలింగ్ కేంద్రం వద్ద సిబ్బంది

- చెన్నూర్ నియోజకవర్గంలో 80.07 శాతం పోలింగ్

కోటపల్లి, డిసెంబర్ 1 : చెన్నూర్ నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ముగిశాయి. ఎన్నికల నిర్వహణకు అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేయగా ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకున్నారు. చెన్నూర్ నియోజకవర్గంలో మొత్తం 188283 మందికి గాను 150754 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోగా 80.07 శాతం పోలింగ్ నమోదైంది. 227 బూత్‌లలో ఎన్నికలు జరగగా 94074 మంది పురుషులకు గాను 75558 మంది తమ ఓటు హక్కు వినియోగించుకోవడంతో 80.32 శాతం పురుష ఓటింగ్ నమోదయింది. 94201 మంది స్త్రీలకు గాను 75194 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోవడంతో 79.82 శాతం స్త్రీల ఓటింగ్ నమోదైంది. 8 మంది ఇతరులు ఉండగా ఇందులో ఇద్దరే ఓటు హక్కును వినియోగించుకోగా 25 శాతం ఓటింగ్ నమోదయింది.

**అత్యధికంగా ఎదుల్లబంధం..**

**అత్యల్పంగా క్యాతనపల్లి..**

చెన్నూర్ నియోజకవర్గంలో జరిగిన ఓటింగ్‌లో మందమర్రి మండలం క్యాతనపల్లి మున్సిపాలిటీలోని 59వ పోలింగ్ బూత్‌లో 55.34 శాతంతో నియోజకవర్గంలోనే అతి తక్కువ ఓటింగ్ శాతం నమోదు కాగా కోటపల్లి మండలంలోని ఎదుల్లబంధం 94.80 శాతం ఓటింగ్‌తో నియోజకవర్గంలో ప్రథమ స్థానంలో నిలిచింది. క్యాతనపల్లి మున్సిపాలిటీలో పోలింగ్ బూత్ నంబర్ 59లో మొత్తం 786 మంది ఓటర్లకు గాను 435 మంది మాత్రమే ఓటు హక్కును వినియోగించుకోవడంతో అతి తక్కువ ఓటింగ్ నమోదైయింది. కోటపల్లి మండలంలోని ఎదుల్లబంధం పోలింగ్ బూత్‌లో 596 మంది ఓటర్లకు గాను 565 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకొని చెన్నూర్ నియోజకవర్గంలోనే ఎదుల్లబంధం ఓటింగ్‌లో టాప్‌లో నిలిచింది.

**కోటపల్లి మండలంలో 89.45 శాతం పోలింగ్..**

చెన్నూర్ నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో ఎన్నికలు జరగగా కోటపల్లి మండలంలో అత్యధికంగా 89.45 శాతం పోలింగ్ నమోదైంది. మండలంలో మొత్తం 25735 మంది ఓటర్లకు ఉండగా 23019 ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. చెన్నూర్ మండలంలో 43825 మందికి ఓటర్లకు 35878 ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడంతో 81.87 శాతం ఓటింగ్ నమోదయింది. భీమారం మండలంలో 12187 మంది ఓటర్లు గాను 10122 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోవడంతో 83.06 శాతం ఓటింగ్ నమోదయింది. జైపూర్ మండలంలో 29331 మంది ఓటర్లకు 24727 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడంతో 84.30 శాతం ఓటింగ్ నమోదయింది. మందమర్రి మండలంలో 77205 మంది ఓటర్లకు గాను 57008 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోవడంతో 73.84 ఓటింగ్ శాతం నమోదయింది.

**ఆదర్శం కోటపల్లి మండలం**

**-16 బూత్‌లలో 90 శాతానికి పైగా ఓటింగ్..**

కోటపల్లి, డిసెంబర్ 1 : అసెంబ్లీ ఎన్నికలలో కోటపల్లి మండలం ఆదర్శంగా నిలిచింది. ఓటు వేయడానికి పట్టణ ప్రజలు బద్ధకిస్తున్న సమయంలో గ్రామీణ ప్రాంతాల్లో ఓటర్లు దూర ప్రాంతాల నుండి తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకొని ఓటు విలువను చాటారు. వృద్ధులు, దివ్యాంగులు సైతం మేము సైతం అంటూ ముందుకు రాగా కోటపల్లి మండలంలో మొత్తం 33 పోలింగ్ బూత్‌లు ఉండగా 16 బూత్‌లలో 90 శాతానికి పైగా ఓటింగ్ నమోదయి శెభాష్ అనిపించుకున్నారు. వెంచపల్లిలో 477 మంది ఓటర్లకు గాను 435 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోగా 91.19 శాతం ఓటింగ్ నమోదయింది. జనగామ గ్రామం 197 పోలింగ్ బూత్‌లో 799 మంది ఓటర్లకు గాను 722 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోగా 90.36 శాతం ఓటింగ్ నమోదయింది. జనగామ గ్రామంలోని 198 పోలింగ్ బూత్‌లో 475 మంది ఓటర్లకు గాను 432 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోవడంతో 90.95 శాతం ఓటింగ్ నమోదయింది. మల్లంపేట గ్రామంలో 823 మంది ఓటర్లకు గాను 770 మంది ఓటర్ల తమ ఓటు హక్కును వినియోగించుకోవడంతో 93.56 శాతం ఓటింగ్ నమోదయింది. సర్వాయిపేట గ్రామంలో 898 మంది ఓటర్లకు గాను 829 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడంతో 92.32 శాతం ఓటింగ్ నమోదయింది. ఎసన్వాయిలో 480 ఓటర్లకు గాను 432 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోవడంతో 90 శాతం ఓటింగ్ నమోదయింది. పంగిడిసోమారం 514 మంది ఓటర్లకు గాను 474 మంది ఓటు హక్కు వినియోగించుకోవడంతో 92.22 శాతం ఓటింగ్ నమోదయింది. పిన్నారం గ్రామంలో 1036 మంది ఓటర్లకు గాను 951 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడంతో 91.80 శాతం ఓటింగ్ నమోదయింది. లింగన్నపేట గ్రామంలో 501 మంది ఓటర్లకు గాను 459 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడంతో 91.62 శాతం శాతం ఓటింగ్ నమోదయింది. పారుపల్లిలోని 212 బూత్‌లో 549 మంది ఓటర్లకు గాను 513 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడంతో 93.44 శాతం ఓటింగ్ నమోదయింది. పారుపల్లిలోని 213 బూత్‌లో 768 మంది ఓటర్లకు గాను 693 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడంతో 90.23 ఓటింగ్ శాతం నమోదయింది. ఎదుల్లబంధం గ్రామంలో 596 మంది ఓటర్లకు గాను 565 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోవడంతో 94.80 శాతం ఓటింగ్ నమోదయింది. రొయ్యలపల్లిలో 796 మంది ఓటర్లకు గాను 734 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోగా 92.21 శాతం ఓటింగ్ నమోదయింది. అన్నారంలోని 219 బూత్‌లో 698 మంది ఓటర్లకు గాను 636 మంది ఓటు హక్కును వినియోగించుకోగా 91.12 శాతం ఓటింగ్ నమోదయింది. బోరంపల్లి గ్రామంలో 299 మంది ఓటర్లకు గాను 273 మంది ఓటు హక్కు వినియోగించుకోవడంతో 91.30 శాతం ఓటింగ్ నమోదయింది. రాంపూర్ గ్రామంలో 844 మంది ఓటర్లకు గాను 771 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడంతో 91.35 శాతం ఓటింగ్ నమోదయింది. మిగతా 17 పోలింగ్ బూత్‌లలోను 80 శాతానికి పైగా ఓటింగ్ నమోదయింది.

# పోలీస్.. భేష్..!

- ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహణపై ప్రశంసలు
- తెలంగాణ-మహారాష్ట్ర సరిహద్దుల పై ప్రత్యేక దృష్టి పెట్టిన పోలీసులు



తెలంగాణ-మహారాష్ట్ర సరిహద్దులలో పర్యటిస్తున్న కలెక్టర్ బాదవత్ సంతోష్, సీపీ రెమా రాజేశ్వరి(ఫైల్)

కోటపల్లి, డిసెంబర్ 1 : అసెంబ్లీ ఎన్నికలను ప్రశాంత వాతావరణలో నిర్వహించి పోలీసులు భేష్ అనిపించుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగగా పోలీస్‌లతో పాటు ప్రతి ఒక్కరు ఊపిరి పీల్చుకున్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో కోటపల్లి, వేమనపల్లి మండలాలు మహారాష్ట్రకు సరిహద్దుగా ఉండటంతో ఈ రెండు మండలాల్లో ఎన్నికల నిర్వహణ పై పోలీస్‌లు ప్రత్యేక దృష్టి పెట్టారు. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడకముందే మంచిర్యాల జిల్లాలోని తెలంగాణ-మహారాష్ట్ర సరిహద్దులపై పోలీసులు ప్రత్యేక నిఘాను పెట్టి ముందుకు సాగారు. సరిహద్దులపై ప్రత్యేక నిఘా పెట్టిన పోలీస్‌లు కోటపల్లి మండలంలోని రాపనపల్లి గ్రామం సమీపంలోని ప్రాణహిత నది పైన నిర్మించిన బ్రిడ్జి పైన అంతరాష్ట్ర చెక్ పోస్టు ఏర్పాటు చేయడంతో పాటు జాతీయ రహదారి నంబర్ 63తో పాటు ప్రాణహిత నది తీరంలో ముమ్మరంగా తనిఖీలను నిర్వహి. సరిహద్దు గ్రామాల ప్రజలతో యువకులతో సమావేశం నిర్వహిస్తూ అప్రమత్తంగా ఉండాలని, గ్రామాల్లోని కొత్త వ్యక్తులు వచ్చినా, అనుమానాస్పదంగా సంచరించినా సమాచారం ఇవ్వాలని సూచించారు. పోలీసులు సరిహద్దు గ్రామ ప్రజలను చైతన్యవంతం చేస్తూ సమన్వయంతో ముందుకు సాగడం వల్ల ఈ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించగలిగారు.

**పాత నేరస్తులపై నిఘా..**ఎన్నికల నేపథ్యంలో పాత నేరస్తులు, మాజీ మావోయిస్టులు, మావోయిస్టు సానుభూతిపరుల పై పోలీస్‌లు నిఘా పెట్టిన పోలీస్‌లు వారికి కౌన్సెలింగ్ ఇవ్వడంతో పాటు ప్రతి గ్రామంలో గ్రామస్తులతో సమావేశాలు నిర్వహించారు. ప్రశాంత ఎన్నికల నిర్వహణకు సహకరించాలని గ్రామాల్లో అనుమానితులు సంచరిస్తే వెంటనే తమకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ముఖ్యంగా యువకులను సమన్వయం చేస్తూ పోలీస్‌లు ముందుకు సాగారు. ఎన్నికల వేల సరిహద్దుల పైన నిఘా పెడుతూనే ప్రజలను చైతన్య వంతులను చేస్తూ ముందుకు సాగారు. కోటపల్లి మండలంలో నక్కలపల్లి, పంగిడిసోమారం, వెంచపల్లి, సూపాక, రొయ్యలపలి, అన్నారం, ఆలుగామ, పుల్లగామ, రాజారం, వేమనపల్లి మండలంలో వేమనపల్లిలోని రెండు పోలింగ్ కేంద్రాలతో పాటు సుంపుటం, జాజులపేట, నాగారం, చామనపల్లి పోలింగ్ కేంద్రాలు సమస్యాత్మకమైనవి ఉన్నాయి. వీటిలో ఎన్నికల నిర్వహణపై పోలీస్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. కోటపల్లి, వేమనపల్లి మండలాలోని పోలింగ్ కేంద్రాలు మహారాష్ట్రకు సరిహద్దుగా ఉండగా అదనపు బలగాలను మోహరించి సరిహద్దులను జల్లెడ పట్టారు.



తెలంగాణ-మహారాష్ట్ర సరిహద్దుల్లో డ్రోన్‌లతో పెట్రోలింగ్..

**తెలంగాణ-మహారాష్ట్ర సరిహద్దులపై ప్రత్యేక దృష్టి..**

తెలంగాణ-మహారాష్ట్ర సరిహద్దుల పై ప్రత్యేక దృష్టి పెట్టిన పోలీస్ ఉన్నతాధికారులు ఎన్నికలు ప్రారంభం నుంచి ఎన్నికలు ప్రశాంతంగా ముగిసే వరకు అదనపు బలగాలతో సరిహద్దులను ఆధీనంలోకి తీసుకున్నారు. కోటపల్లి మండలంతో పాటు వేమనపల్లి మండలాల్లోని మారుమూల గ్రామాల్లో మంచిర్యాల జిల్లా కలెక్టర్ బాదవత్ సంతోష్, రామగుండం సీపీ రెమా రాజేశ్వరి, మంచిర్యాల డీసీపీ రాంనాథ్ కేకన్, ఏసీపీ మోహన్‌లతో పాటు పోలీస్ అధికారులు పర్యటించి ఓటింగ్‌పై అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. తెలంగాణ మహారాష్ట్ర సరిహద్దుల్లో డ్రోన్ పెట్రోలింగ్‌ను ఏర్పాటు చేసి వేమనపల్లి మండలంలోని కళ్ళంపల్లి నుంచి కోటపల్లి మండలంలోని అర్జునగుట్ట వరకు ఉన్న తెలంగాణ మహారాష్ట్ర సరిహద్దులను పర్యవేక్షించారు. ప్రాణహిత నది తీరంలో స్పెషల్ పార్టీతో జల్లెడ పడుతూ ఎన్నికలు ముగిసే వరకు తమ ఆధీనంలోకి తీసుకున్నారు. మహారాష్ట్ర పోలీస్‌లతో సమన్వయంతో ముందుకు సాగిన తెలంగాణ పోలీస్ ఇటు వైపు మన రాష్ట్ర పోలీస్‌లతో కుంబింగ్ నిర్వహించడంతో పాటు మహారాష్ట్ర వైపు మహారాష్ట్ర పోలీస్‌లతో ప్రత్యేక బందోబస్తును నిర్వహించారు. ఎన్నికలను ఎలాంటి గొడవలు, హింసాత్మక సంఘటనలు జరగకుండా ముగించడం పట్ల పోలీస్‌లకు అభినందనలు వెల్లవెత్తుతున్నాయి



సరిహద్దు గ్రామాల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్న అధికారులు, పోలీసులు



పోలింగ్ కేంద్రం వద్ద ఓటర్లతో మాట్లాడుతున్న సీపీ రెమా రాజేశ్వరి